# ప్రజాశక్తి

గురువారం 24 ఆగష్టు 2023 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల






# మాగాణి సాగుపై అయోమయం

- ఆందోళనలో సాగర్ జలాశయం నీటి మట్టం
- ఖరీఫ్‌ను ముంచిన కరువు..
- ఇప్పుడు రబీపైనా ప్రభావం



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

**సాగర్ జలాశయంలో నీటి మట్టం ఆందోళన కలిగిస్తోంది. ఎగువ నుంచి వరద నీరు రానందున నీటిమట్టం తగ్గిపోయింది. సాగర్ జలాశయంలో గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 312.05 టిఎంసీలు కాగా ప్రస్తుతం 148.75 టిఎంసీలే ఉంది. ఇన్‌ఫ్లో కేవలం తొమ్మిది వేల క్యూసెక్కులే ఉంది. ఎగువ నుంచి వరద నీరు పెద్దగా రావడం లేదు. దీంతో సాగర్ ఆయకట్టులో ఈ ఏడాది మాగాణి సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే ఆయకట్టులో నాట్ల కోసం రైతులు సన్నాహాల్లో ఉన్నారు. నారుమడులు పోశారు. నీటి కోసం ఎదురుచూస్తున్నారు.**

సాగర్ కాలువల్లో నీరు వచ్చే పరిస్థితి లేదు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సాగర్ ఆయకట్టులో కుడికాలువ కింద 1.90 లక్షల ఎకరాల్లో మాగాణి ఉంది. 2.50 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు వేస్తారు. సాగర్ కాలువ కింద సాగు అంతా రబీ సీజన్‌లోనే ఉంటుంది. ఇప్పటివరకూ కృష్ణానదికి ఎగువ నుంచి వరదనీరు రావడం లేదు. వర్షాలు లేవు. దీంతో శ్రీశైలం జలాశయంలోనూ నీరు సమృద్ధిగా లేదు. 215.52 టిఎంసీలకు గానూ కేవలం 108 టిఎంసీలే ఉంది. ఒక వేళ పైనుంచి వర్షాలకు వరదనీరు వచ్చినా శ్రీశైలం జలాశయం నిండటానికే సరిపోతాయి. గతేడాది ఈ సీజన్‌కు జలాశయాల్లో నీరు సమృద్ధిగా ఉంది. కాలువలకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది ఆ పరిస్థితి లేదు. మాగాణి సాగుపై ఆశలు కనిపించడం లేదు. త్రిపురాంతకం, కురిచేడు, దర్శి ప్రాంతాల్లో నార్లు పోశారు. అద్దంకి బ్రాంచి కాలువ పరిధిలోనూ ఇదే పరిస్థితి. నీరు వస్తుందా? లేదా? అన్నది సందిగ్ధంగా మారింది. రబీలో కీలకమైన పంటలన్నీ సాగర్ ఆయకట్టులోనే సాగవుతాయి. అన్ని పంటలకు నీరు అవసరం ఉంది. ఆరుతడి పంటలకూ సాగర్ నీరే దిక్కు. గుండ్లకమ్మ రిజర్వాయర్ కూడా గేట్లకు మరమ్మతులు లేక నీటిని నిలిపే పరిస్థితి లేదు. గుండ్లకమ్మ రిజర్వాయర్ పరిధిలోనూ 80 వేల ఎకరాల్లో సాగుకు నీరందించాల్సి ఉంది. ఇక్కడా రైతులకు నీటిపై ఆశలు లేవు. ఇంతవరకూ దాని మరమ్మతులు కాలేదు. ఇక ఖరీఫ్ కూడా పూర్తిగా దెబ్బతింది. పది శాతం కూడా సాగు కాలేదు. వర్షాభావం కొనసాగుతోంది. వర్షాలు లేవు. కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి. మరో వైపు ఎండలు పెరిగాయి. దీంతో ఖరీఫ్ సాగు చేజారింది. ఆగస్టుతో ఖరీఫ్ సీజన్ గడువు ముగియనుంది. ఇప్పుడు వర్షాలు పడినా సాగుచేసే పంటలు పెద్దగా లేవు. రబీకి వెళ్లడమే. ప్రత్యామ్నాయ పంటలు ఏమిటనే దానిపై వ్యవసాయశాఖ ▶ 2లో



షాదీతోఫా చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

## అర్హులందరికీ షాదీతోఫా

మంత్రి మేరుగు నాగార్జున

4లో ▲



ప్రకాశం పంతులు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్‌పర్సన్

## టంగుటూరి ఆశయాలు స్ఫూర్తిదాయకం


- మంత్రి ఆదిమూలపు సురేష్
- ఘనంగా ప్రకాశం పంతులు జయంతి

5లో ▲









# మాగాణి సాగుపై అయోమయం

(మొదటిపేజీ తరువాయి)

ఈ ఏడాది దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. నాలుగేళ్ల తర్వాత జిల్లాలో కరువు పరిస్థితులు ముందుకు వచ్చాయి. సాగుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రస్తుతం పొలాలన్నీ బీడులుగానే ఉన్నాయి. ఎక్కడా పంటలు లేవు. రబీపైనా రైతుల్లో ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఎందుకంటే రిజర్వాయర్లలో నీరు లేకుంటే దాని ప్రభావం అన్ని రకాల పంటలపై ఉంటుంది. ఎగువ నుంచి వరదనీరు వస్తేనే రిజర్వాయర్లకు నీరు చేరుతుంది. ఏదేమైనా ప్రస్తుతం రైతుల్లో సాగుపై ఆందోళనగానే ఉంది.

## CHANGE OF NAME

I, SAMERA SHAHEEN FATIMA, D/O SHAIK ANWAR BASHA residing at D.no:1-203-e-89-b, behind current office, madeena masjid line, markapur have changed my name from SAMERA SHAHEEN FATIMA to SHAIK SAMEERA SHAHEEN FATIMA

---

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**ఓ.ఎస్ నెం.677/2021**

నెమిలిదిన్నె చిన్నఅంకిరెడ్డి మరియు మరొకరు ....వాదులు

ఎదిరి

సబ్బసాని యోగమ్మ మరియు ఐదుగురు ... ప్రతివాదులు

టు,
1.సబ్బసాని లోకేష్‌రెడ్డి...డి3
తండ్రి ఈశ్వర్‌రెడ్డి
2.సబ్బసాని కీర్తిరెడ్డి.......డి4
భర్త లోకేష్‌రెడ్డి
డి3 మరియు డి4 ఇరువురి నివాసం కరెంట్ ఆఫీసు ఎదురుగా, కందులాపురం గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాదులు, ప్రతివాదులపై పర్మినెంట్ ఇన్‌జెక్షన్ పరిహారము పొందగోరి దావాను దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో 3వ మరియు 4వ ప్రతివాదులకు ఏమైన ఆక్షేపనలు ఉండిన యెడల 30.08.2023వ తేది ఉదయం 10:30గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు సదరు దావాను విచారించి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతిన)

గిద్దలూరు
తేది:23-08-2023 ఇట్లు
శ్రీ శివపురం వెంకటనాగేంద్రబాబు
శ్రీ ఉదయగిరి మల్లికార్జునరావు
వాదుల పరం అడ్వకేట్లు,
గిద్దలూరు.

---

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
**ఓ.ఎస్.నెం.317/2022**

బిట్వీన్
షేక్ షబానా @ షబానూర్ ......వాది
మరియు షేక్ గోరే సాహెబ్ ..........ప్రతివాది

టు,
షేక్.గోరే సాహెబ్ తండ్రి షేక్.బహదూర్ సాహెబ్, ఈశ్వరరెడ్డి కాలేజీ, కందులాపురం గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాది అయిన షేక్ షబానా @ షబానూర్ ప్రతివాదితో జరిగిన వివాహమును రద్దు పరచమని కోరుతూ దాఖలు చేసిన దావాలో ప్రతివాది అయిన మీకు సమన్సు పంపించినను మీకు ముట్టనందున శ్రీకోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని ఆర్డర్ వేస్తూ ది.06-09-2023కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉదయం 10.30ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, మీ తరపున వకీలు ద్వారా మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 06-09-2023
బి.జహీర్ అహ్మద్, ఎల్ఎల్.బి,
వాది తరపున అడ్వకేట్
సెల్ : 8331021878,
అచ్చంపేట రోడ్డు
సాయి కృష్ణ సినిమా హాలు
సత్తెనపల్లి మండలం
పల్నాడు జిల్లా.

---

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**ఓ.ఎస్.నెంబర్ 51/2022**

కామునూరి హరికృష్ణ ... వాది

వర్సెస్

రెబ్బవరపు సింప్సన్ అలియాస్ సింసన్ మరియు ఇతరులు ... ప్రతివాదులు

టు,
1)రెబ్బవరపు సింప్సన్ అలియాస్ సింసన్, తండ్రి శ్రీరాములు, వయసు 53సం, హిందూ,వ్యవసాయం, నివాసం బ్యూలా సిటీ, పి. గుడిపాడు పోస్ట్, సంతనూతలపాడు మండలం, ప్రకాశంజిల్లా.

**దావాసమను**

పై నెంబర్ దావా తేదీ : 04-09-23దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తే: 04-09-2023దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు)

తేది :23-08-2023
వాయిదా తేదీ:04-09-2023 ఇట్లు
ఎస్.ఎం బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269.

---

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**ఓ.ఎస్.నెంబర్ 49/2022**

కామునూరి వెంకట నరసింహం ... వాది

వర్సెస్

రెబ్బవరపు సింప్సన్ అలియాస్ సింసన్ మరియు ఇతరులు ... ప్రతివాదులు

టు,
రెబ్బవరపు సింప్సన్ అలియాస్ సింసన్, తండ్రి శ్రీరాములు, వయసు 53సం, హిందూ,వ్యవసాయం, నివాసం బ్యూలా సిటీ, పి. గుడిపాడు పోస్ట్, సంతనూతలపాడు మండలం, ప్రకాశంజిల్లా.

**దావాసమను**

పై నెంబర్ దావా తేదీ : 31-08-23దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తే: 31-08-2023దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు)

తేది :23-08-2023
వాయిదా తేదీ 31-08-2023 ఇట్లు
ఎస్.ఎం.బాషా,
వాది తరుపు అడ్వకేట్, పొదిలి,
ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269.

---

## వేలం ప్రకటన

దరిశి ఎస్.ఇ.బి. ఆవరణలో క్రైమ్ నెం. : 56/2020 మద్యం కేసులో పట్టుబడిన ఒక కారు (రిజిస్టర్ నెం. : టిఎస్11యుసి 0108)కు 24-08-2023 (గురువారం) తేదీన ఉదయం 09-00 గంటలకు వేలం పాట జరుగును. గవర్నమెంట్ ధర రూ. 2,00,000/-లు. వేలంపాటలో పాల్గొనదలిచిన వారు ముందుగా రూ.1000/-లు అడ్వాన్స్ చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము. వేలం పాట పాడుకున్న వెంటనే 3వ వంతు పైకము చెల్లించవలయును. ఎటువంటి నోటీసు లేకుండా వేలంపాట నిలిపివేయు అధికారము డిపార్ట్‌మెంట్ వారికి కలదు. హెచ్చు పాటదారుడు తాను పాడుకున్న సొమ్ముకు సంబంధించి జిఎస్‌టి 12% ట్యాక్స్ చెల్లించవలయును.

వేలం పాట తేదీ : 24.08.2023

ఇట్లు
బి.సుందర రామయ్య
ఇన్‌స్పెక్టర్,
ఎస్.ఇ.బి. స్టేషన్, దరిశి,
ప్రకాశం జిల్లా.

---

## ప్రకటన

మా క్లయింటు కారంచేడు మండలం స్వర్ణ గ్రామ కాపురస్థుడు సలగల జాన్ గారి కుమారుడు సలగల దేవిడ్ గారి వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

మా క్లయింటుకు సంబంధించిన ఆస్తి యొక్క క్రింది తెల్పిన లింక్ దాక్యుమెంట్లు మా క్లయింటు చీరాల గడియారం స్తంభం వద్ద జెరాక్స్ తీసుకొను నిమిత్తం వెళ్ళుచుండగా క్రింద తెల్పిన దాక్యుమెంట్లు జారీపోయినవి. ఎంత వెదికిననూ కన్పించలేదు. కాబట్టి ఎవ్వరికైన దొరికిన యెడల నాకు గాని నా క్లయింటుకు గాని అందజేయవలసిన నదిగా కోరుచున్నాను.

(i) 21-06-2012వ తేదీన వ్రాయబడిన విక్రయ దస్తావేజు Doc. No. 2583/12 of Chirala SRO. )
(ii) 11-11-2020వ తేదీన వ్రాయబడిన విక్రయ ఎగ్రిమెంటుతో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు Doc. No. 5188/20 of SROChirala.
(iii) 10-03-2020వ తేదీన వ్రాయబడిన విక్రయ దస్తావేజు Doc. No. 1470/20 SRO Chirala.
(iv) 09-04-2009వ తేదీన వ్రాయబడిన విక్రయ దస్తావేజు Doc. No. 1393/2009 SRO Chirala.

**Bandarupalli Hemanth Kumar,**
B.Com., B.L. Advocate & Notary
(Govt. of India) Church Compound,
Perala Chirala-523 157,
Cell: 9440242350

---

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**EP NO: 157/2019**
ఇన్
**OS NO : 486/2015**

చెన్నం రాజేశ్వరి ...డి.హెచ్.ఆర్

మరియు

నల్లూరు అన్నపూర్ణ ..... జె.డి.ఆర్

To
నల్లూరి అన్నపూర్ణ భర్త వెంకట్రావు డోర్ నెంబర్ 4-107, కరవది గ్రామం ఒంగోలు మండలం, పిన్ : 523182,

**ప్రకటన**

పై నెంబర్ ఇపీలో మీకు ఎన్ని పర్యాయములు ఆర్డర్ 21 రూల్ 66 సేల్ నోటీసులు పంపిననూ ముట్టనందున మీ నోటీస్ నిమిత్తం వాయిదా తేదీ13-09-2023 న ఉన్నది కావున ఆరోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియ పరచుకొనగలరు లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానం చేయబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 13-09-2023

ఇట్లు
ఎం.గంగాధరరావు
కె.శివప్రసాదరావు
వై.శ్రీనివాసులు
ఎస్.సత్యనారాయణ
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాదులు
ఒంగోలు

---

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**ఐ.ఎ.నెం.1113/2021**
ఇన్
**ఓఎస్ నెం.677/2021**

నెమిలిదిన్నె చిన్నఅంకిరెడ్డి మరియు మరొకరు ...పిటీషనర్లు/వాదులు

ఎదిరి

సబ్బసాని యోగమ్మ మరియు ఐదుగురు .... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
1.సబ్బసాని లోకేష్‌రెడ్డి... ఆర్3
తండ్రి ఈశ్వర్‌రెడ్డి
2.సబ్బసాని కీర్తిరెడ్డి.......ఆర్4
భర్త లోకేష్‌రెడ్డి
ఆర్3 మరియు ఆర్4 ఇరువురి నివాసం కరెంట్ ఆఫీసు ఎదురుగా, కందులాపురం గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో పిటీషనర్లు/వాదులు, రెస్పాండెంట్లు/ప్రతివాదులపై ఇంటరిమ్ ఇన్‌జెక్షన్ పరిహారము పొందగోరి పిటీషన్‌ను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో 3వ మరియు 4వ రెస్పాండెంట్స్/3వ మరియు 4వ ప్రతివాదులకు ఏమైనా ఆక్షేపనలు ఉండిన యెడల 30-08-2023వ తేది ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో వారి ఎదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు సదరు పిటీషన్‌ను విచారించి తీర్మానించబడునని మీకు తెలియజేయడ మైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతిన)

గిద్దలూరు
తేది:23-08-2023 ఇట్లు
శ్రీ శివపురం వెంకటనాగేంద్రబాబు
శ్రీ ఉదయగిరి మల్లికార్జునరావు
పిటీషనర్లు/వాదుల పరం అడ్వకేట్లు,
గిద్దలూరు.

---

**జనరల్ నోటీసు**

మహారాజ శ్రీ ఒంగోలు జిల్లా జడ్జి వారి కోర్టులో
**G.W.O.P.No.8/2023**

అన్నపురెడ్డి వెంకట సుబ్బలక్ష్మి ..... పిటీషనర్
వర్సెస్
అన్నపురెడ్డి వెంకట రత్నమ్మ మరొకరు ......రెస్పాండెంట్స్

పై నెంబరు పిటీషనర్, 1 మరియు 2 రెస్పాండెంట్స్ కి కోడలు, అట్లాగే మైనర్స్ అయిన అన్నపురెడ్డి రోహిత్ రెడ్డి మరియు అన్నపురెడ్డి లక్ష్మీ సాయితేజశ్విలకు తల్లి అవుతుంది. పిటీషనర్ భర్త గారైన అన్నపురెడ్డి పెద ఆదిరెడ్డి గారు 05-09-2018 న గుండెపోటుతో మరణించాడు.. అన్నపురెడ్డి పెద ఆదిరెడ్డి గారికి వైద్యఖర్చులు వగైరాల నిమిత్తం పెద్దమొత్తంలో ఖర్చు అయినది. సదరు పైకం ఇతరుల దగ్గర అప్పుగా తీసుకొచ్చి వైద్యానికి ఖర్చు చేశారు. ఇప్పుడు సదరు అప్పుల వాళ్ళు అప్పుతీర్చమని ఒత్తిడి చేయుచున్నారు. సదరు పిటీషన్ షెడ్యూలు ఆస్తి పిటీషనర్ భర్త గారైన అన్నపురెడ్డి పేద ఆదిరెడ్డిగారి పేరున వున్నది. అతనికి వారసులుగా అతని తల్లిగారైన 1వ రెస్పాండెంట్, పిటీషనర్ మరియు అతని మైనర్ పిల్లలైన అన్నపురెడ్డి రోహిత్ రెడ్డి, అన్నపురెడ్డి లక్ష్మీ సాయితేజశ్విని వున్నారు. మైనర్ పిల్లలకి పిటీషన్ షెడ్యూలు ఆస్తిలో 2/4వ వంతు షేర్ కి వారసులవుతారు. ఇప్పుడు అప్పులు తీర్చుటకు, పిల్లల చదువులకు డబ్బు అవసరమై వున్నది. సదరు పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని పిటిషనర్ మరియు 1వ రెస్పాండెంట్ అమ్ము జూపగా సదరు కొనుగోలు దారులు మైనర్ పిల్లల వాటాకు రాబడిన ఆస్తిని అమ్ముటకు కోర్టువారి పర్మిషన్ తీసుకోవలసిందిగా తెలిపారు. కావున పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిలో మైనర్ పిల్లలకి రావలసిన 2/4వ వంతు షేర్ ని కూడ అమ్ముటకు పర్మిషన్ కోరుచూ కోర్టులో పిటీషన్ దాఖలు చేయగా వాయిదా తేదీ. 28-08-2023న ఉన్నది. అందుపై ఎవరికైనా, ఎలాంటి అభ్యంత రములు ఉన్నయెడల శ్రీ కోర్టువారి యెదుట తేదీ. 28-08-2023న ఉదయం గం.10 లకు స్వయంగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై అభ్యంత రములు తెలియపరుచుకొనవలసినది. తెలియజేయద మైనచో. మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది 23.08.2023

ఇట్లు
బొడ్డు రామలింగం
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు

---

**చరిత్ర సృష్టించిన చంద్రయాన్-3**

ప్రజాశక్తి-దరిశి

అంతరిక్ష చరిత్రలో చంద్రయాన్-3 చరిత్ర సృష్టించిందని స్థానిక ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రయాన్-3 విజయవంత మైనందుకు ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

---

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారికోర్టులో
**OS NO 461/2017**

దాసరి నాగభూషణం ...వాది

వర్సస్

రావులపల్లి నాగరాజు ..... ప్రతి వాది

టు
రావులపల్లి నాగరాజు
తండ్రి సుబ్బారావు, గుమ్మలంపాడు గ్రామం సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా

మీకు వాది ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచుండుట చేత పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయులాగు కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేయుచు తేదీ 30-08-2023కి వాయిదా వేసినారు ఆ రోజున ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా వకీలుద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ కు ఆక్షేపణలు తెలుపు కొనవలసినది లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయ డమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
పెగడ శ్రీనివాసులు
అడ్వకేట్,ఒంగోలు

---

## బహిరంగ ప్రకటన

మా క్లయింటు ప్రకాశం జిల్లా, పొన్నలూరు గ్రామం & మండలం, డోర్ నెం. 1-240, రు లో నివాసి అయిన కమ్మ మహిమ తేజ తండ్రి బసవ నాగేశ్వరరావు అనువారు మాకు ఇచ్చిన సంజాయిషి మేరకు ఇందు మూలముగా యావన్ మందికి తెలియ జేయునది ఏమనగా

ఈ దిగువ షెడ్యూలు ఆస్తి మా క్లయింటు ప్రకాశం జిల్లా పెళ్ళూరు నివాసి ఈమని శివ తండ్రి జాలయ్య నుండి 29-07-2023 న విక్రయ ఖరారు అగ్రిమెంటు వ్రాయించుకొని యున్నారు. ఈమని శివ పేర్నమిట్ట, రెడ్డి బజారుకు చెందిన పేర్నమిట్ట కమలాదేవి భర్త పేర్నమిట్ట నారాయణ రావు నుండి విక్రయ ఖరారు అగ్రిమెంటు 21-06-2023న పొంది ఉన్నాడు. సదరు ఆస్తికి సంబంధించి పేర్నమిట్ట నారాయణరావు తండ్రి హనుమంతరావు. కాళహస్తి అరవింద రెడ్డి జి.పి.ఏ. ఏజెంటు అలూరి రామబ్రహ్మచారి నుండి 27-07-1994న కొనుగోలు చేసి దస్తావేజు 2453/1994న రిజిస్టరు కాబడిన ఆస్తి అయి ఉన్నది. మా క్లయింటు షెడ్యూలు ఆస్తిని పై అగ్రిమెంటు ద్వారా విక్రయము చేయుచు కోవలెనని ఉన్నందున ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల వారు వారం రోజుల లోగా ఈ దిగువ అడ్రస్సుకు ఆక్షేపణలు తెలియపరచగలరు.

**షెడ్యూలు**

ప్రకాశం జిల్లా, ఒంగోలు స, రి, యిలాకా, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్లోని అన్నవరప్పాడు. పోతురాజుపాలెం సందలి, 6వ వార్డు, 6వ బ్లాకు, అన్నవరప్పాడు గ్రామ సర్వే నెం. 106/1, 106/2 రు లలో పైన తెలిపిన విధముగా నాకు హక్కులు కలిగి నీకు విక్రయించిన ప్లాటు నెం.174 రులోని 416.6/9 చ.గ.లు. విస్తీర్ణంగా గల ఖాళీ స్థలమునకు హద్దులు:

**తూర్పు :** బజారు ఈ దిశ 50 అ.లు
**దక్షిణము :** ప్లాటు నెం. 72 రులోని స్థిరాస్తి – ఈ దిశ 75 అ.లు:
**పడమర :** నిల్వ స్థలం– ఈ దిశ 50 అ.లు.
**ఉత్తరము :** ప్లాటు నెం.175 రులోని స్థిరాస్తి – ఈ దిశ 75 అ.లు

యీ హద్దులలోని 3750 చ.గ.లు లేక 416.6/9 చ.గ.లు లేక 52 గదుల 6 చ.అ.లు లేక 347,870 చ.మీ.లు ఖాళీ స్థలము,

ఒంగోలు
తేది: 23-08-2023, ఇట్లు
P.S.V సత్యనారాయణరెడ్డి
P.శరణ్య,
అడ్వొకేట్లు, గోల్డెన్ టవర్స్, ఒంగోలు,
269390411081 7836027234

ప్రజాశక్తి
గురువారం 24 ఆగస్టు 2023



## విద్యార్థిని మృతి

**ప్రజాశక్తి - మార్టూరు రూరల్**

తల్లిదండ్రులు మందలించారని పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ ఇంటర్ విద్యార్థిని చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ కోడూరి కమలాకర్ తెలిపారు. మండలంలోని జొన్నతాళికి చెందిన పోతినేని ధనలక్ష్మి(16) చిలకలూరిపేట శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతోంది. ఈ నెల 4న కాలేజీ నుంచి ఇంటికి వచ్చిన ధనలక్ష్మి సెల్ ఫోన్ చూసుకుంటూ ఉండగా తండ్రి మందలించాడు. దీంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగుమందు త్రాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరు సర్వజన సమగ్ర వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ బుధవారం వేకువజామున పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతురాలి తల్లి పోతినేని శ్రావణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ కొండ్రకొండ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో పోస్ట్ మార్టం నిర్వహించారు. కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందించారు.

## చెట్టును ఢీ కొన్న కారు ఒకరికి గాయాలు

**కొండపి :** చెట్టును కారు ఢీకొట్టడంతో తృటిలో తప్పిన పెను ప్రమాదం మండలంలోని ముప్పవరం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లగా ఈ నెల 20న వివాహం చేసుకున్న కొండపి మండలం పెదకండ్లగుంట గ్రామానికి చెందిన కొల్లా పవన్‌కుమార్, రాజేశ్వరిలు తిరుపతి వెళ్లి వస్తున్న క్రమంలో బుదవారం ఉదయం 5 గంటల సమయంలో కొండపి మండలం ముప్పవరం ఎస్సీకాలని దాటి గ్రామం మొదటిలో వచ్చే సరికి కారు డ్రైవర్ నిద్రమత్తు కారణంగా రోడ్డు పక్కన ఉన్న చింత చెట్టుకు బలంగా ఢీకొట్టడంతో కారు ప్రమాదానికి గురి అయింది. వెంటనే అక్కడ ఉన్న గ్రామస్తులు 108కి సమాచారం అందించారు. క్షతగాత్రులను కొండపి ప్రభుత్వ వైద్య శాలకు తీసుకెళ్లారు. ప్రమాదంలో పెళ్లికూతురు మేనత్త మామిడి శారదకు తలకు భలమైన గాయాలవగా, పెళ్లి కొడుకు తల్లిదండ్రులకు స్వల్ప గాయాలయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు. మెరుగైన వైద్య సేవలు నిమిత్తం 108 వాహనంలో ఒంగోలు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారని వారు తెలియజేశారు

# వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

**ప్రజాశక్తి-పొదిలి**

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న క్లాప్ మిత్రులకు 13 నెలల వేతనాల బకాయిలు తక్షణం చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం క్లాప్ మిత్రల వేతన బకాయిలు సమస్యపై సిఐటియు ఆధ్వర్యంలో పొదిలి ఎంపిడిఓ ఆఫీస్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులు చేస్తున్న నిరుపేదలైన దళితులకు 13 నెలలుగా వేతనాలు చెల్లించుకుంటే వారు ఎలా బ్రతకాలని అన్నారు. నిరంతరం దళితుల సంక్షేమమే మా ధ్యేయం అంటున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 95శాతం దళితులు ఉన్న క్లాప్ మిత్రులకు జీతాలు చెల్లించకపోవడమేనా అని ప్రశ్నించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి జీతాలు ఇస్తామంటూ కాలం గడిపిన ప్రభుత్వం నిధులు విడుదలైనా జీతాలు చెల్లించలేదన్నారు. కార్మికులందరికి హెల్త్ అలవెన్స్ మంజూరు చేయాలని, క్లాప్ మిత్ర కార్మికుల జీతాలు పంచాయితీ నిధులకు ముడిపెట్ట కుండా నేరుగా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలన్నారు. ఈ ధర్నాలో పారిశుద్ధ్య కార్మికులు టి.జాన్ డేవిడ్, పేరయ్య, టి ఇశ్రాయేల్, టి.నరసయ్య, మోషే, వి.సంపూర్ణ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న గ్రామీణ పారిశుద్ధ్య కార్మికులు

# బాలిక కుటుంబానికి 10 లక్షల పరిహారం అందించాలి

### - ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె రమాదేవి

**ప్రజాశక్తి-కనిగిరి**

కనిగిరి మండలం ఎన్ గొల్లపల్లి చెరువు సమీపంలో సోమవారం సాయంత్రం కసాయి తండ్రి చేతిలో అతి కిరాతకంగా హత్యకు గురైన బాలిక మంజుల మృతదేహానికి పోస్టుమార్టం చేసేందుకు కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో మహిళా వైద్యులు లేకపోవడంతో ఒంగోలు తీసుకువెళ్లి పోస్టుమార్టం నిర్వహించాలని వైద్యశాల అధికారులు నిర్ణయించారు. దీంతో కనిగిరిలోనే బాలికకు పోస్టార్టం నిర్వహించాలని ఐద్వా, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వ వైద్యశాల వద్ద నిరసన తెలియజేశారు. దీంతో ఒంగోలు నుంచి ఐదుగురు వైద్యులు కనిగిరికి వచ్చి బుధవారం సాయంత్రం పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కే రమాదేవి మాట్లాడుతూ ఇంతటి దారుణానికి ఒడిగట్టిన బాలిక తండ్రి వెంకటేశ్వర్లును కఠినంగా శిక్షించాలన్నారు. బాలిక కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్గ్రేషియా అందించి ఆదుకోవాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కనిగిరి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె బషీర, ప్రసన్న, నాయకులు రమణమ్మ, ఖాదర్‌బి, శాంతకుమారి, రత్తమ్మ, సిఐటియు నాయకులు పిసికేశవరావు, ఆర్ మాలకొండయ్య, నరేంద్ర, ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలియజేస్తున్న సిఐటియు, ఐద్వా, ప్రజాసంఘాల నాయకులు

# బాలుడి ఆచూకీ కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు

### - మార్కాపురం డిఎస్‌పి వీర రాఘవరెడ్డి

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

యర్రగొండపాలెంలోని 565 జాతీయ రహదారి పక్కన కొత్తపల్లి గ్రామ సమీపంలోని రెస్ట్ రూం వెనుక ఈ నెల 16వ తేదీన అనుమానాస్పదంగా బాలుని మతదేహం లభ్యమైన సంగతి తెలిసిందేనని మార్కాపురం డిఎస్పీ వీర రాఘవరెడ్డి తెలిపారు. ఈ బాలుడి ఆచూకీ కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఆయన చెప్పారు. బుధవారం యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్పీ వీర రాఘవరెడ్డి తెలిపారు. బాలుడి ఆచూకి కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధికారులకు సమాచారం అందించినట్లు చెప్పారు. రెండు రాష్ట్రాలలో ఎక్కడైనా ఇంటి పరిసరాల ప్రాంతాల్లో ఎవరికైనా బాలుడి ఆచూకి తెలిసినా, తప్పిపోవడం, కనిపించకపోవడం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మృతి చెందిన బాలుడి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

**సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి :** యర్రగొండపాలెం సర్కిల్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, పెద్దదోర్నాల, పెద్దారవీడు మండలాల్లోని వ్యాపారస్తులు తమ వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎంతో ఉపయోగం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ మారుతీకష్ణ, ఎస్సై జి కోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిపై కత్తితో దాడి

**ప్రజాశక్తి - అద్దంకి**

పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో షాది ఖానా ప్రక్కన నివాసముంటున్న శికాకొల్లి పూర్ణచంద్రరావు తన నివాసంలో ఇంటి పనులు చేసుకుంటున్నాడు. అదే సమయంలో పట్టణానికి చెందిన ఆలమూరి నీలకంఠం అనే యువకుడు పూర్ణచంద్రరావు ఇంటిలోకి చొరబడి అతనిపై కత్తితో విచక్షణారహితంగా బుధవారం మధ్యాహ్నం దాడి చేశాడు. గాయపడ్డ బాధితుడిని కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు కిమ్స్‌కు తరలించారు. నిందితుడు నీలకంఠాన్ని పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అక్రమ సంబంధం వ్యవహారమే దాడికి కారణమై ఉంటుందని అనుమానిస్తున్నారు. బాధితుడు ఇచ్చే వాంగ్మూలంతో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


బాధితుడు పూర్ణచంద్రరావు

## మోటారు సైకిల్ అదుపు తప్పి గిరిజన యువకుడు మృతి

**పెద్దదోర్నాల :** మోటారు సైకిల్ అదుపు తప్పి గిరిజన యువకుడు మృతి చెందిన సంఘటన పెద్ద దోర్నాల మండలంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం..మరిప్రాలెం నుంచి కుడుముల హనుమయ్య మోటారు సైకిల్‌పై బొమ్మలాపురం గండి చెరువు మీదుగా భ్రమరాంబ కాలనీకి వెళుతున్నాడు. ఈ క్రమంలో మార్గమధ్యలో మోటారు సైకిల్ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో కుడుముల హనుమయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మోటారు సైకిల్‌పై ఉన్న భూమని పోతయ్య, అంకన్నలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 సహాయంతో పెద్దదోర్నాలలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎస్సై అంకమరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


మృతుడు హనుమయ్య

## బైక్, ఆంబులెన్స్ ఢీకొని ఇద్దరికి గాయాలు

**భట్టిప్రోలు (వేమూరు) :** మద్యం మత్తులో ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్ బైకులను ఢీ కొట్టాడు. ప్రమాదంలో ఇరువురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన ఘటన బుధవారం వేమూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొల్లూరు మండలం ఈపూరు గ్రామానికి చెందిన ఈపురు ఎబు, కొల్లూరుకు చెందిన గుమ్మడి శ్రీనివాసరావు బైకుపై తెనాలి వెళుతున్నారు. అదే క్రమంలో భీమవరం నుండి విజయవాడ వెళుతున్న ప్రైవేటు అంబులెన్స్ వేమూరు తహశీల్దార్ కార్యాలయం వద్దకు రాగానే వెనుక నుండి బైకును ఢీ కొట్టింది. ప్రమాదంలో బైకుపై ఉన్న ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వైద్య చికిత్స నిమిత్తం తెనాలి వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**రేపల్లె** అనారోగ్యంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన రేపల్లె బస్టాండ్‌లో బుధవారం చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తి రేపల్లె బస్టాండ్‌లో పడిపోయి ఉండగా స్థానికులు గమనించి ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రేపల్లె నుండి చెరుకుపల్లి బస్ టికెట్ మృతిని దగ్గర ఉందనీ పోలీసులు గుర్తించారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలియ రాలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ట్రాఫిక్ రూల్స్ అధిగమిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ


వాహనదారులతో మాట్లాడుతున్న సిఐ

**ప్రజాశక్తి- కొత్తపట్నం**

కొత్తపట్నం పోలీస్‌స్టేషన్ ఎదురు ఉన్న రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులను ఎస్ఐ సాంబశివరావు బుధవారం తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనదారులతో ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ అధిగమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పనిసరిగా హెల్మెట్స్ ధరించాలని, ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో యాక్సిడెంట్లు జరుగుతున్నాయని వాటిని నివారించాలంటే తప్పనిసరిగా హెల్మెట్లు ఉండాలని వాహనదారులకు తెలియజేశారు. యువకులు బండిపై ముగ్గురు వెళ్లే వాహదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. 10 ద్విచక్రవాహనదారులపై రూ.1350 అపరాధ రుసుము వేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ పెట్రోలింగ్ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# డివిజనల్ రైల్వే మేనేజర్‌ను కలిసిన 'పిడతల'


రామకృష్ణతో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

**ప్రజాశక్తి - గిద్దలూరు**

గిద్దలూరు వైఎస్ఆర్సిపి నేత పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి బుధవారం గుంటూరులో డివిజనల్ రైల్వే మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని రాచర్ల రైల్వే గేట్, పాములపల్లి రైల్వే గేట్ తో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన డివిజనల్ రైల్వే మేనేజర్ రామకష్ణ దష్టికి తీసుకువెళ్లారు. ఇటీవల పాములపల్లి రైల్వే గేటు వద్ద రైల్ గేట్ వేసిన సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వద్ధుడుని వైద్యశాలకు తరలించాల్సి రావడంతో అక్కడే ఉన్న కొందరు వద్ధుడిని తమ భుజాలపై వైద్యశాలకు తీసుకువెళ్ళిన విషయాన్ని డివిజనల్ రైల్వే మేనేజర్ దష్టిలో ఉంచారు. అలానే రాచర్ల రైల్వే గేటు వల్ల హెల్త్ ఎమర్జెన్సీ అవసరమైన వారు చాల ఇబ్బందులు పడుతున్నారని త్వరగా ప్రజల సమస్యలను దష్టిలో ఉంచుకొని రాచర్ల రైల్వే గేటు సమస్య పరిష్కరించాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన డివిజనల్ రైల్వే మేనేజర్ రామకష్ణ సాధ్యమైనంత త్వరగా ఫ్లై ఓవర్ నిర్మాణ సాధ్య సాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని డివిజనల్ రైల్వే మేనేజర్ రామకష్ణ హామీ ఇచ్చారు

# అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలల కమిషన్ ఆకస్మిక తనిఖీ

- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ - బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

**ప్రజాశక్తి - అద్దంకి**

చిన్నారులకు పోషకాహారం అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తుందని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. టిహెచ్ఆర్ తీసుకుంటున్న పిల్లల ఆరోగ్య పరిస్థితిపై ప్రతినెల సర్వే జరుగుతుందని చెప్పారు. అద్దంకి ప్రాజెక్టు పరిధిలోని బత్తులవారిపాలెం, ఇందిరా నగర్ సెంటర్1, 2, 3 అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారం గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం టిహెచ్ఆర్ ఇస్తున్నారా అని ఆరా తీశారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లో రాగి పిండి, బెల్లం, అటుకులు, చిక్కీలు, జొన్న పిండి, ఖర్జూరాలు ఇవ్వడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. బత్తులవారిపాలెం సెంటర్లో మెనూ ప్రకారం పాలు, గుడ్లు ఇవ్వడంలేదని, మరుగుదొడ్ల సౌకర్యం లేదని గుర్తించారు. సెంటర్ మార్చాలని ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ పీడీ దీప్తిని



అంగనవాడీ కేంద్రాల్లో తనిఖీలు చేస్తున్న కమిషన్ సభ్యులు

ఆదేశించారు. సిడిపిఓలు, సూపర్వైజర్ల నివేదికలతో పాటు స్వయంగా తనిఖీలు జరుగుతున్నాయని అన్నారు. బాల్య వివాహాల నిరోధకానికి ప్రత్యేక కార్యాచరణ అమలవుతుందని అన్నారు. రెవెన్యూ, పంచాయతీ శాఖ భాగస్వామ్యంతో మహిళా పోలీసులు, సచివాలయ కార్యదర్శులు, వాలంటరీల బాల్య వివాహాలను నియంత్రిస్తామనారు. గుడ్ టచ్, బాడ్ టచ్ అంశాలపై బాలికలకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అవగాహన కల్పిస్తుందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, తహసిల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఓఆర్డబ్ల్యు, డిసిపి యు శ్యామ్యూల్ రాజ్ పాల్గొన్నారు.

**చీరాల :** బాలలను పనిలో పెట్టుకుంటే బాల కార్మికుల చట్టం కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అబ్రహం అన్నారు. మండలంలో స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వెట్టి చాకిరి నిర్మూలనపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పర్చూరు, చీరాల మండలాల్లో ఈనెల 22, 23 తేదీలలో బ్రిక్స్, క్వారీల వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని అన్నారు. షాడోస్ సంస్థ ప్రతినిధి డాక్టర్ డేవిడ్ సన్ సాల్మన్ మాట్లాడుతూ బాల కార్మికులకు ఆరోగ్యం క్షీణిస్తుందని అన్నారు. ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని పిల్లల్ని చదివించాలని అన్నారు. బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం నేరమని అన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఓ బి భాగ్యలక్ష్మి, జాహీదా, కానిస్టేబుల్ సాంబయ్య పాల్గొన్నారు.



సాయిబాబు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

## కామ్రేడ్ సాయిబాబుకు ఘన నివాళి

**భట్టిప్రోలు :** సిపిఎం రేపల్లె డివిజన్ మాజీ కార్యదర్శి దివి సాయిబాబు 17వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం బాపట్ల కార్యదర్శి టి కృష్ణమోహన్ మాట్లాడారు. నిబద్ధత, నిజాయతీగా తుది శ్వాస విడిచే వరకు పార్టీకి అంకితభావంతో పని చేసిన వ్యక్తి సాయిబాబు అని అన్నారు. వ్యవసాయ కార్మికులు, చిరు వ్యాపారులు, కర్షకుల కూలి రేట్లు పెంపుదలకు కృషి చేశారని అన్నారు. ఆయన లోటు పార్టీకి తీరనిదన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జి సుధాకర్, రైతు సంఘం నాయకులు వి వెంకట్రామయ్య, కె రామస్వామి, మురుగుడు సత్యనారాయణ, జి నాగరాజు, నాగ మల్లేశ్వరరావు ఉన్నారు.

## జ్వరపీడితులకు వైద్యం చేయండి

**బాపట్ల :** మండలంలోని మురుకొండపాడు ప్రజలకు త్రాగునీరు అందించే చెరువు నీటిలో కంకటపాలెం నుండి వచ్చే మురుగునీరు కలిసి తాగునీరు కలుషితం అవుతున్నాయి. ఆ నీటిని త్రాగి మురకొండపాడు ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడంలేదని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన బుధవారం గ్రామాన్ని సందర్శించారు. జ్వరాల బారిన పడిన జ్వర పీడితులను పరామర్శించారు. పారిశుధ్య సమస్యను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 50మంది డెంగ్యూ, మలేరియా జ్వరాలతో బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో టెస్ట్ కిట్లు కూడా లేవని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే విషజ్వరాలు ప్రబలుతున్నాయని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం వల్ల సక్రమంగా పనిచేయడం లేదని అన్నారు. వైద్యం కూడా అందుబాటులో లేదని అన్నారు. అధికారులు శ్రద్ధతీసుకుని గ్రామ ప్రజలను కాపాడాలని కోరారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు ముక్కమాల సాంబశివరావు, చెన్నుపాటి కిషోర్, గుడిపల్లి సాంబశివరావు, గొట్టిముక్కల వెంకయ్య, కిషోర్, జాషువా, దాసరి రాజశేఖర్, కంకటపాలెం సర్పంచి వీర రాఘవయ్య, డేవిడ్, నార్నె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపుపై జెసి విచారణ

**పర్చూరు :** నియోజకవర్గంలో అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారని టిడిపి నాయకులు, ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు, అనర్హులు ఓటర్లుగా ఉన్నారని అధికార వైసిపి నాయకులు ఆమంచి కృష్ణమోహన్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు అందిన నాలుగు ఫిర్యాదులపై బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. ఈ ఫిర్యాదులపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జెసి సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విచారణకు వచ్చానని జెసి తెలిపారు. ఒకే పేరుతో వందల దరకాస్తులు చేయవచ్చా అని నాయకులు ప్రశ్నించగా రోజుకు ఐదు నుండి 10వరకు బూతు పరిధిలో చేసుకోవచ్చని అన్నారు. రెండు నెలల్లో 30కె మించి దరకాస్తు చేయకూడదని చెప్పారు. డబుల్ ఎంట్రీ ఉన్న వాటిని ఫిర్యాదు ఆధారంగా సరిచేస్తామన్నారు. వారం రోజుల్లో ఫిర్యాదులపై నివేదికను ఎన్నికల కమిషన్‌కు అందజేస్తామని జెసి అన్నారు. ఆయన వెంట తహశీల్దారు ఉష్రశ్రీ, శ్రీనివాసరెడ్డి, ప్రధాన పార్టీల నాయకులు హాజరయ్యారు.

**పర్చూరు :** ఒక పద్ధతి ప్రకారం దొంగ ఓట్లను చేర్పించారని వైసీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ ఆరోపించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నకిలీ ఓట్లపై తాము విచారణ కోరినట్లు తెలిపారు. తాము దొంగ ఓట్లను మాత్రమే తొలగించాలని కోరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కోట హరిప్రసాద్, వాసుబాబు, శివరాం, ఉప్పలపాటి చెంగలయ్య, పఠాన్ కాలేషా, గడ్డం మస్తాన్ వలి, గోరంట్ల శివకుమారి, తులసి నాగమణి, తోకల కృష్ణమోహన్, గాదె సురేష్, జంగా అనిల్, హేమంత్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదరించాలి

**ప్రజాశక్తి - బాపట్ల**

తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా ఆదరించే స్వభావాన్ని నేటి తరానికి అలవర్చే విధంగా పాఠశాల దశనుండే అవగాహన కల్పించాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి నారాయణమూర్తి కోరారు. స్థానిక ఎన్జీవో హోంలో బుధవారం నిర్వహించిన ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన మాట్లాడారు. కరోనా అనంతరం రైళ్లలో సీనియర్ సిటిజన్స్‌కు ప్రయాణ రాయితీని రైల్వే తొలగించిందని అన్నారు. తిరిగి రాయితీలు పునరుద్ధరించాలని కోరారు. సీనియర్ సిటిజన్ వాక్యాన్ని అనుభవజ్ఞులు అని మార్పు చేయాలనే అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి



సమావేశంలో వి నారాయణమూర్తి

తీసుకెళ్తామన్నారు. నేటి యువకులే రేపటి వృద్ధులు అనే అంశాన్ని వారికి గుర్తుండిపోయే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వృద్ధాప్యం వరం అనే అంశంపై విస్తృతంగా సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. సభకు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు జీవి బ్రహ్మం అధ్యక్షత వహించారు. ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణం స్వీకారం చేశారు. కార్యక్రమంలో భావపురి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె శ్రీహరిరావు, రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సిహెచ్ పరమేశ్వరరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామచంద్రరావు, అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు ఎం వెంకటేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు కట్టా రాజ్‌వినయ్ కుమార్, బాపట్ల జిల్లా అధ్యక్షులు వైవి నరసింహారావు, జిల్లా కార్యదర్శి పల్లపోలు నాగమనోహర్‌లోహియా, నూర్ భాషా, సిద్దయ్య, బత్తుల బ్రహ్మారెడ్డి, చుక్కపల్లి రామకోటయ్య, ఎలమందారెడ్డి, నాగవీరభద్రచారి, అత్తలూరి రామారావు, మునిరుల్లా ఖాన్ పాల్గొన్నారు.

## విభేదాల సమస్య కొలిక్కి వచ్చేనా ?

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

భట్టిప్రోలు మేజరు పంచాయతీ పాలకవర్గంలో నెలకొన్న విభేదాల నేపధ్యంలో మంత్రి మెరుగు నాగార్జున పంచాయతీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పంచాయతీలో 16వార్డులు ఉండగా 13మంది అధికార వైసిపికి చెందిన వారే సభ్యులుగా ఉన్నారు. కొందరు సభ్యులు సర్పంచ్ గ్రూపులుగా ఏర్పడ్డారు. ఎవరికి వారే అన్నట్లు ఉన్నారు. పంచాయితీకి రూ.కోటికి పైగా ఆదాయం ఉంది. కానీ ఎలాంటి అభివృద్ధి జరగలేదని గ్రామంలో ఆరోపణలు ఉన్నాయి. పనులు చేయకుండానే బిల్లులు చేయాలని అధికారులపై వత్తి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తమకు తెలియకుండా బిల్లులు చేస్తే ఇబ్బందులు పడతారని మరోవర్గం సభ్యులు అధికారులను బెదిరిస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. కనీసం వీధిదీపాలు కూడా లేక ప్రజలు చీకట్లో ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మంత్రి చేసిన ప్రయత్నం ఏమేరకు ఫలిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## చంద్రయాన్ -3 విజయం చారిత్రాత్మకం

**ప్రజాశక్తి - బాపట్ల**

భారత అంతరిక్ష చరిత్రలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైందని మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ఆయన బుధవారం అభినందనలు తెలిపారు.

**టిడిపి :** చంద్రయాన్ 3 విజయవంతమైన సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ వేగేసిన నరేంద్ర వర్మ టిడిపి కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.

**చీరాల :** చంద్రయాన్-3 విజయోత్సవం దేశానికే గర్వకారణమని జెవివి రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు.

## మెప్మా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి - రేపల్లె**

అవినీతికి పాల్పడిన మెప్మా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం కార్యదర్శి సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. మోసపోయిన డ్వాక్రా మహిళల సమస్యలపై పోరాట కమిటీని ఎన్నుకున్నారు. అవినీతికి పాల్పడిన మెప్మా ఆర్పీలు, మెప్మా సిబ్బందిని తక్షణం సస్పెండ్ చేయాలన్నారు. కేసులు నమోదు చేసి డబ్బు రికవరీ చేసేవరకు పోరాటం సాగిస్తామన్నారు. ఐద్వా అధ్యక్షురాలు షేక్ జహీద్, కార్యదర్శి షేక్ ఆశ చదువు రాని పేద మహిళలతో జగనన్న పథకాల పేరుతో సంతకాలు చేయించుకుని బ్యాంకుల్లో లక్షల రుణాలు తీసుకుని మోసం చేశారని అన్నారు. సమస్య పరిష్కారం చేయకపోతే మెప్మా కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం నాయకులు కె ఆశ్వీరాధం, బాధిత మహిళలు పాల్గొన్నారు.

## సజ్జా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**ప్రజాశక్తి - వేటపాలెం, చీరాల**

ప్రజలకు సేవ చేసేందుకే సజ్జా ఫౌండేషన్ మెమోరియల్ స్థాపించినట్లు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జా రవీంద్రబాబు, పొన్నూరు మాజీ మున్సిపల్ చైర్మన్, టిడిపి నాయకురాలు డాక్టర్ సజ్జా హేమలత అన్నారు. పందిళ్లపల్లి శివాలయంలో సజ్జా ఫౌండేషన్, సిబాల్ లైఫ్ హాస్పిటల్స్ సంయుక్తంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొల్లా చంద్రలేఖ, డాక్టర్ బి శ్రీదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**చీరాల :** బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థిని జ్యోతికి రోటరీ సభ్యుడు బండారుపల్లి హేమంత్ కుమార్ రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక ప్రసాద్ నగర్‌లోని దీవోరా బాలికల వసతి గృహంలో ఉంటూ చదువుతున్న విద్యార్థికి కాలేజీ ఫీజు నిమిత్తం సహాయం చేశామన్నారు.

## అర్హులందరికీ షాదీతోఫా

**భట్టిప్రోలు :** సంక్షేమ పథకాల అమలులో వైసిపి ప్రభుత్వం దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున అన్నారు. బుధవారం జరిగిన పంచాయతీ పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హత ఉన్న షేక్ సమీమున్నిసా కుటుంబానికి షాదీ తోఫాను చెక్కును అందజేశారు. టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ దారా రవికిరణ్మయి, కో ఆప్షన్ సభ్యులు సలీమ్, నాయకులు చెన్నయ్య, కార్యదర్శి కోట శ్రీనివాసరావు ఉన్నారు.

## రైతులకు శిక్షణ

**పంగులూరు :** ఖరీఫ్ సీజన్లో మినుము, మొక్కజొన్న, మిరప పంటల సాగు పద్ధతులపై తూర్పుకొప్పెరపాడులో బుధవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ పథకం కింద జరిగిన శిక్షణకు డిడిఏ విజయనిర్మల అధ్యక్షత వహించారు. ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఓబయ్య, శాస్త్రవేత్త సురేఖ దేవి, ఉద్యానవన శాఖ అధికారి జెనిమ్మ రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఓ సుబ్బారెడ్డి, సర్పంచ్ వై కళ్యాణి, ఎంపీటీసీ సింధూర, సొసైటీ అధ్యక్షులు నాగేశ్వరరావు, పి సునీత, శివాని, శ్రీలక్ష్మి, ప్రియ, ఫిలిప్, వైసిపి నాయకులు వై శ్రీనివాసరావు, జలీల్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు చలో విజయవాడ

**రేపల్లె :** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని 24న జరిగే చలో విజయవాడకు కార్మికులు తరలిరావాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్ కోరారు. మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఈనెల 24న చలో విజయవాడ కార్యక్రమ పోస్టర్స్ ఆవిష్కరించారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని కోరారు. టైం స్కేల్ వర్తింపజేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. సిపిఎస్ రద్దు చేసి ఎపిఎస్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు దనాల శివ పాల్గొన్నారు.

# 'టంగుటూరి' ఆశయాలు స్ఫూర్తిదాయకం

**- మంత్రి ఆదిమూలపు సురేష్**

**- ఘనంగా ప్రకాశం పంతులు జయంతి**

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రాభివద్ధికి ప్రజలందరూ కలిసి కట్టుగా కషి చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి సందర్భంగా కలెక్టర్‌లోని ఆయన విగ్రహానికి మంత్రి సురేష్, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఛార్జి కలెక్టర్ కె. శ్రీనివాసులు, పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ ప్రసాదరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్రకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను వారు తిలకించారు. టంగుటూరి ప్రకాశం పంతులు కుటుంబ సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ, ధైర్యానికి, త్యాగనిరతికి నిలువెత్తు నిదర్శనం ప్రకాశం పంతులు అని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆంధ్రుల కీర్తిని ఇనుమడింపజేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఇన్‌ఛార్జి కలెక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒయుడిఎ ఛైర్మన్ మీనా కుమారి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** ఆంధ్రరాష్ట్ర తొలిముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తి ప్రదాత అని ఎంపిపి నలనలపు అంజమ్మ తెలిపారు. మండల పరిధిలోని వినోదరాయుని పాలెంలో టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి సర్పంచి ట్టమనేని అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణకు టంగుటూరి తెలుగు వారందరినీ ఏకం చేసినట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ



స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న అతిథులు

పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంసతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తొలుత ప్రకాశం పంతులు కాంస్య విగ్రహనికి పులమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయమణి, తహశీల్దారు సజన్ కుమార్, నలమలపు కష్ణారెడ్డి ,పోలినేని కోటయ్య తదితరులు పాల్గొన్నారు. **తర్లుపాడు :** మండల పరిధిలోని లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రకాశం పంతులు జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 ఎ.సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ షేక్ మౌలాలి, ఉపాధ్యాయులు షేక్ షెక్షావలి తదితరులు పాల్గొన్నారు. **టంగుటూరు :** టంగుటూరు శాఖ గ్రంథాల యంలో ప్రకాశం పంతులు జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. **చీమకుర్తి :** టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సెంటర్‌లో ప్రకాశం పంతులు సేవా సమితి అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐ జి.రామిరెడ్డి పాల్గొని ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులఅర్పించారు. ఈ కార్యాక్రమంలో రోటరీక్లబ్ నాయకులు పిఎస్.మూర్తి,ఎం. చలమయ్య, వీరారెడ్డి, చలువాదిశ్రీను, ఖాదర్‌వలి, యాదగిరి, కోటేశ్వర రావు, సీతాపతి, రమణ పాల్గొన్నారు. అభయ కళారాధన అధ్యక్షుడు మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాలలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ



ప్రకాశం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జంకె

కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సాయి శ్రీనివాస్, ఆర్ఐ వెంకటేశ్వరరెడ్డి, పాఠశాల కర స్పాండెంట్ అంజిరెడ్డి పాల్గొన్నారు. కేంద్రాల్లో అందు బాటులో ఉన్నట్లు తెలిపారు. **కొనకనమిట్ల :** కొనకనమిట్లలోని ఏపి పాఠశాలలో ప్రకాశం పంతులు జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు గాయం కాశిరెడ్డి, ఎఎస్ఐ మురళి, ఉపాధ్యా యులు ఎస్‌కెజి.మస్తాన్, సాయి లక్ష్మి, రహీం పాల్గొన్నారు. **శింగరాయకొండ :**శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు పద్మజ మాట్లాడుతూ ప్రకాశం పంతులు జీవిత చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిఇటి అన్వర్ పాల్గొన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సిఐ దాచేపల్లి రంగనాథ్, పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి.శ్రీరామ్ ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. **మార్కాపురం :** బ్రిటీష్ వారి తూటాలకు తన గుండెను చూపించి ప్రాణాలు సైతం లెక్క చేయని ధైర్యశాల టంగుటూరి ప్రకాశం పంతులు అని వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి కొనియాడారు. ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా తన నివాస గృహంలో టంగుటూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠ శాలలో ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో,కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ వెన్నా క్రిష్ణారెడ్డి అధ్యక్షతన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి నిర్వహించారు.

# పారిశుధ్య కార్మికుల నిరసన

**బకాయి వేతనాలు చెల్లించాలని**

**ప్రజాశక్తి-టంగుటూరు**

పంచాయతీ కార్మికులకు నెలకు కనీస వేతనం రూ 18,000 చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి రాము డిమాండ్ చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మున్సిపల్ ప్రాంతాలలలో మాదిరిగా కార్మికులకు ఇస్తున్న అలవెన్సులు అన్నీ కూడా పంచాయతీ కార్మికులకు వర్తింపజేయాలన్నారు. ప్రతి నెల 5వ తేదీనే జీతాలు ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయం పరిపాలన అధికారి వసంత కుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా నాయకులు పి. శ్రీనివాసరావు, కట్టా ఈశ్వరమ్మ, కాలే విమల, కొమ్ము రవి, ఎస్.ఈశ్వరమ్మ, కె.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. **దర్శి :** పారిశుధ్య కార్మికులకు 10 నెలల వేతన బకాయిలు చెల్లించేవరకూ పోరాటం తప్పదని సిఐటియు దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఇస్మాయిల్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ 2022 అక్టోబరు నుంచి 2023జులై వరకూ కార్మికులకు జీతాలు పెడింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఇఒఆర్‌డి శోభన్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దానయ్య, గంగయ్య, చలమయ్య, తిరుపతమ్మ, బాలగురవయ్య, కోటయ్య, ఏసు, నాంచారయ్య, రూతమ్మ, లక్ష్మీదేవి, సంపూర్ణ, శ్రీను, ఇస్సాక్ పాల్గొన్నారు. **పామూరు :** స్వచ్ఛభారత్ కార్మికులకు (క్లాప్ మిత్రులకు) పది నెలల జీతాలు ఇవ్వాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ




పామూరులో నిరసన తెలుపుతురన్న కార్మికులు

సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కె.మాల్యాద్రి మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న కార్మికులకు 7 నెలల నుంచి 23 నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు.కార్మికులు అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నట్లు తెలిపారు. 15వ ఆర్థిక నిధుల నుంచి కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆయన తెలిపారు. తొలుత షేక్ అల్లాభక్షు కార్మికులకు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలో కాశయ్య, మోషే, అంకయ్య, బాల చెన్నయ్య, సాంసన్, మహాదేవయ్య, గురవయ్య, అంకయ్య తదితరులు పాల్గొన్నారు. **గిద్దలూరు రూరల్ :** స్వచ్ఛభారత్ క్లాప్ మిత్రులకు జీతాలు చెల్లించాలని కోరుతూ ఎంపిడిఒ కార్యాలయం పారిశుధ్య కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భ:గా సిఐటియు మండల నాయకులు డి.శ్రీను మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోకవడంతో కుటుంబ పోషణ జరక కార్మికులు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కార్మికులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛభారత్ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జి. ఆనందరావు మాట్లాడుతూ ఒక్కొక్క కార్మికుడికి 18 నుంచి 30 నెలల జీతాలు పెడింగ్‌లో



టంగుటూరులో వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల కొండయ్య, యాకోబు ,కాశయ్య తదితరులు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** పారిశుధ్య కార్మికులకు 10 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని గ్రీన్ అంబాసిడర్ కార్మికుల యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి షడ్రక్ డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయంలో షడ్రక్ అధ్యక్షతన గ్రీన్ అంబాసిడర్ కార్మికులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు రాయల మాలకొండయ్య మాట్లాడుతూ 2021 అక్టోబర్ 2న రాష్ట్రంలో 43,534 మంది అంబాసిడర్ కార్మికులను నియమించినట్లు తెలిపారు. వారిలో దాదాపుగా సగం మంది జీతాలు రాక చాలీచాలని వేతనాలతో రాజకీయ ఒత్తిడితో పనులు మానుకున్నట్లు తెలిపారు. మండలంలో పనిచేస్తున్న కార్మికులకు 10 నెలల జీతాలు రాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అవసరమైన చోట కొత్త కారిట్మకులను నియమించాలన్నారు. కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఒ తాతపూడి సుకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భోగం వెంకటయ్య, జక్కుల గోపాలకష్ణ, కె.చిన్నయ్య, మితుకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. రఘురాం

## బొట్లపాలెంలో ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేయాలి

**- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్**

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని, గ్రామాన్ని కలెక్టర్, జిల్లా ఎస్‌పిలు సందర్శించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఎల్‌బిజి భవన్‌లో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు అధ్యక్షతన బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. రఘురామ్ మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకున్న యువకుడి తల్లి జక్కుల అనురాధ, సోదరి కామసూరి మౌనికపై హత్యయత్నం చేసిన అమానుష ఘటనపై కలెక్టర్, జిల్లా ఎప్‌పి బొట్లపాలెం గ్రామాన్ని సందర్శించి పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర నాయకులు పాలడుగు విజయేంద్ర బహుజన్ మాట్లాడుతూ ఆటవిక దాష్టీకానికి గురైన జక్కుల అనురాధ, కామనూరి మౌనికలకు సమాజం అండగా నిలవాలన్నారు. బాధితులే బ్రాహ్మరెడ్డి కుటుంబంపై దాడి చేసినట్టు దర్శి ఎస్ఐ రామకష్ణ తప్పుడు కేసు పెట్టించారన్నారు. ఈ కేసును ఎస్‌పి మల్లిక గార్గ్ తప్పుడు కేసుగా సిఫారసు చేసినట్లు తెలిపారు. అయితే ఎస్‌పి మహిళలపై తప్పుడు కేసు కట్టిన దర్శి ఎస్ఐ రామకష్ణ పై కనీసం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు మాట్లాడుతూ పోలీసులు తమకు అనుకూలంగా ఉన్నారని అహంకారంతో గంగిరెడ్డి బ్రాహ్మరెడ్డి తమ భార్య పుల్లమ్మతో కలిసి పగతోమార్చిలో ఒకసారి ఈ నెల 14 రాత్రి దళిత మహిళలపై హత్య యత్నం చేసినట్లు తెలిపారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు తొరటి ఆనంద్ మాదిగ, ఎస్‌సి,ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మెడ బలిమి కోటేశ్వరరావు, ఎస్‌సి,ఎస్‌టి సబ్ ప్లాన్ సాధన కన్వీనర్ కొప్పోలు సుబ్బారావు మాట్లాడుతూ బొట్లపాలెం గ్రామాన్ని కలెక్టర్, ఎస్‌పి సందర్శించి బాధిత మహిళా కుటుంబానికి ధైర్యం చేకూర్చాలన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు షమ్మీ,పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాజ శేఖర్, ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా దర్శి మండలం బొట్లపాలెంలో ఘటన చోటు చేసుకుందన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, అత్తంటి శ్రీనివాసరావు, వి.మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలు లేకుండా చూడాలి

**ప్రజాశక్తి-దర్శి**

విద్యుత్ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి విద్యుత్ కోతలులేకుండా చూడాలని ఎడిఎ పిచ్చయ్య తెలిపారు. తాళ్లూరు సబ్‌స్టేషన్‌లో ఎఇ బ్రహ్మయ్య అధ్యక్షతన బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్ కోతలు విధించేటప్పుడు ముందుగానే వినియోగదారులకు తెలపాలన్నారు. రైతులు, వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో పేరుకు పోయిన విద్యుత్ బకాయిలు లబ్ధిదారులు వెంటనే చెల్లించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల ప్రభుత్వం సానుకూలత

- అందుబాటులో ట్రాన్స్‌ఫార్మర్లు
- అవసరాన్ని బట్టి విద్యుత్ కనెక్షన్లు
- వచ్చే ఏడాది నుంచి ప్రీపెయిడ్ మీటర్లు
- విద్యుత్ ఎస్ఇ సత్యనారాయణ

**ప్రజాశక్తి-మార్కాపురం**

వ్యవసాయ రంగంలో విద్యుత్ శాఖ నుంచి ఎలాంటి నష్టం వాటిల్లకుండా సకాలంలో స్పందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ జిల్లా ఎస్ఇ కెవిజి.సత్యనారాయణ తెలిపారు. స్థానిక విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతుల కోసం 1700 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. రైతుల అవసరాన్ని బట్టి విద్యుత్ కనెక్షన్ మంజూరు


మాట్లాడుతున్న విద్యుత్ ఎస్ఇ సత్యనారాయణ

చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ రంగానికి సంబంధించి 4,500 విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉండగా అందులో ఈ ఏడాదిలోనే 4వేల కనెక్షన్‌లు మంజూరు చేసినట్లు చెప్పారు. మరో 500 కనెక్షన్లు కూడా వచ్చే నెల మొదటి వారంలోపు ఇవ్వనున్నట్లు తెలిపారు. మార్కాపురం డివిజన్‌లో బిల్ కలెక్షన్ తక్కువగా ఉందన్నారు. రూ. 7 కోట్ల మనర బకాయిలు ఉన్నట్లు చెప్పారు. వసూలుకు తమ సిబ్బందికి టార్గెట్ పెట్టామన్నారు. ఇటీవల టెంపరేచర్ పెరిగినందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. దాన్ని అధిగమించేందుకు జిల్లా వ్యాప్తంగా రూ. 840 కోట్లతో చర్యలు చేపడుతున్నామన్నారు. అందులో రూ. 190 కోట్లు మార్కాపురం డివిజన్‌లో వెచ్చించనున్నట్లు చెప్పారు. దీని ద్వారా ప్రతి సబ్ స్టేషన్ నుంచి వ్యవసాయ విద్యుత్ సరఫరా లైన్ ప్రత్యేకంగా ఉంటుందన్నారు. ప్రతి గ్రామానికి త్రీ ఫేజ్ విద్యుత్‌ను సరఫరా చేస్తామన్నారు.
వచ్చే ఏడాదిలో ప్రిపెయిడ్ మీటర్లు రాబోతున్నట్లు ఎస్ఇ తెలిపారు. సెల్ రీఛార్జి మాదిరిగా విద్యుత్ మీటర్లకు రీఛార్జి చేసుకోవచ్చన్నారు. దీంతో బిల్ రీడింగ్ లాంటి సమస్యలు ఇక ఉండవన్నారు. విద్యుత్ చౌర్యం కూడా ఉండదన్నారు. విద్యుత్ సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 1912కు డయల్ చేసి సమస్యలు చెప్పవచ్చన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మార్కాపురం ఎస్ఇ పివి.నాగేశ్వరరావు, డిఇఇ సియానాయక్ తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న సర్పంచి చంద్రశేఖర్

## పాకల సర్పంచి ప్రమాణ స్వీకారం

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

శింగరాయకొండ మండలం పాకల పంచాయతీ సర్పంచిగా సైకం చంద్రశేఖర్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల నిర్వహించిన సర్పంచి ఉపఎన్నికల్లో గెలుపొందిన సైకం చంద్రశేఖర్ చేత ఎన్నికల రిటర్నింగ్ అధికారి డోలా శ్రీనివాసరావు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ సర్పంచి పని చేసిన అనుభవం తనకు ఉందన్నారు. ఆ అనుభవంతో గ్రామపంచాయతీ అభివద్ధికి కషి చేస్తానని తెలిపారు. ఉప ఎన్నికల్లో తన విజయానికి తోడ్పడిన గ్రామ ప్రజలకు కతజ్ఞతలు తెలిపారు. సచివాలయ అధికారుల సహకారంతో గ్రామాన్ని అభివద్ధి చేసేందుకు ముందుంటానని తెలిపారు. అనంతరం అధికారులు,. గ్రామ ప్రజలు, టిడిపి నాయకులు సర్పంచి సైక్యం చంద్రశేఖర్‌ను ఘనంగా సత్కరించారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

**ప్రజాశక్తి-ముండ్లమూరు**

ముండ్లమూరు అంబేద్కర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని బాలల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా బియ్యం, కందిపప్పు ,కోడిగుడ్లను నిల్వను పరిశీలించారు. అనంతరం కెజిబివి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంటు సిడిపిఒ అంజమ్మ, ఎంఇఒలు వెంకటేశ్వర్లు, సుబ్బారావు ఎంపిడిఒ హనుమంతరావు, ఇఒఆర్‌డి రాజశేఖరరెడ్డి,వైద్యాధికారి జ్యోతి, ఎఎస్ఐ పవన్ కుమార్, మహిళా పోలీస్ శాంతిప్రియ, అంగన్‌వాడీలు మంజులవాణి, అజిత్‌కుమారి పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల్లో తనిఖీ

**ప్రజాశక్తి-పిసిపల్లి**

మండల పరిధిలోని చింతగుంపల్లి, గుంటుపల్లె రైతు భరోసా కేంద్రాలను ఎఒ జి.వెంకటస్వామి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2023 సీజన్‌లో సాగు చేసిన పంటలకు రైతులు ఇ-క్రాప్ నమోదు చేయించు కోవాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు విఆర్ఒల ద్వారా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. యూరియా, కాంప్లెక్స్, డిఎపి ఎరువలు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

## రైతులకు శిక్షణ

**ప్రజాశక్తి-పెద్దారవీడు**

మండల పరిధిలోని తోకపల్లి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఎఫోర్ట్ వారి ఆధ్వర్యంలో చిలీ రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర సస్య రక్షణ పద్ధతుల గురించి రైతులకు శిక్ష ఇచ్చారు. అనంతరం పసుపు నీలం అట్టలు, లింగాకర్షణ బుట్టలు, బంతి పువ్వు మొక్కలు మిర్చి రైతులకు అందజేశారు. ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్ లక్ష్మీరెడ్డి, డిపిఒ సర్వేష్ శివ, జిగీష, రైతులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు ఆశీర్వాదం

**ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్**

మండల పరిధిలోని కోయిలపాడు గ్రామానికి చెందిన తవ్వా శేషగిరిరావు కుమారుడు హరికష్ణ,కోటేశ్వరి వివాహ వేడుకలు ఇటీవల నిర్వహించారు. అందులో భాగంగా వైసిపి నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కదిరి బాబూరావు బుధవారం కోయిలపాడు వెళ్లి నూతన దపంతులు హరికష్ణ, కోటేశ్వరిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి బాబూరావు, తవ్వా తిరుపతయ్య, పట్నం తిరుపతయ్య, నున్న నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపు కోసం కృషి చేయండి

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల**

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

రానున్న ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని టిగడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో దామచర్ల జనార్ధన్ రావు అధ్యక్షతన ఒంగోలు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో మైనారిటీ నాయకులకు చేసిన పనులు ప్రతి ఒక్కరికి వివరించి వారిలో చైతన్యం తీసు కోరావాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఏం చేయబోతుందో ప్రతిఒక్క మైనారిటీ సభ్యులకు తెలియజేయాలన్నారు. త్వరలో ముస్లిం, మైనార్టీలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు


మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

తెలుసుకుంటామన్నారు. పార్టీ అధికారంలో వచ్చాక ఆ సమస్యలు తీర్చే బాధ్యత తాను తీసుకుంటానని దామచర్ల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ కఫిల్ బాషా, తెలుగు యువత మాజీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, పఠాన్ హనీఫ్ ఖాన్, షేక్ అల్లా భక్షు, షేక్ అజిమున్నీసా, షేక్ అజీజ్, షేక్ వలీ, షేక్ మహమ్మద్ ఖాన్, షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

### టిడ్కోలో ఇళ్లు రద్దయిన వారికి

# డబ్బులు చెల్లించాలి

**సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్**

**ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్**

టిడ్కో పథకంలో ఇంటి కోసం డబ్బులు చెల్లించి, ఇళ్లు రద్దు అయిన వారందరికీ వారు కట్టిన డబ్బులు తిరిగి చెల్లించాలని సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ కోరారు. ఈమేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఇళ్లు రద్దయిన వారికి తిరిగి ఆ డబ్బులు చెల్లించే విషయంలో స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు లేఖ ఉంటేనే ఇస్తామని అధికారులు చెప్పడం దారుణమన్నారు. ఈ విధానాన్ని తాము ఖండిస్తున్నామని తెలిపారు. టిడ్కో ఇళ్ల కోసం ఐదేళ్ల కిందట నగరపాలక సంస్థ డబ్బులు వసూలు చేసిందని తెలిపారు. అందులో కొంతమందికే ఇళ్ల నిర్మాణాల పనులు మొదలు పెట్టారన్నారు. మిగిలిన వారివి రద్దు చేశారని తెలిపారు. ఇళ్లు రద్దు చేసిన వారికి దాదాపు రూ.17 కోట్ల రూపాయాలు తిరిగి చెల్లించాల్సి ఉందన్నారు. అందులో కేవలం రూ.3 కోట్లు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. ఈ డబ్బులను లబ్ధిదారులకు తిరిగి చెల్లించే విషయంలో వరుస క్రమంలో ముందుగా డబ్బుల కోసం అర్జీ పెట్టుకున్న వారికి కాకుండా స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు ఉన్నవారికే చెల్లిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే అనేక మంది తమ డబ్బులు తమకు చెల్లించాలని ఏళ్ల తరబడి నగరపాలక సంస్థ కార్యాలయం చుట్టూ తిరుగు తున్నారని వివరించారు. అందులో అప్పులు తెచ్చి డబ్బులు కట్టిన వారి పరిస్థితి మరింత దారుణంగా ఉందని తెలిపారు. డబ్బులు కోసం ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి వరుస క్రమంలో డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. మిగిలిన రూ.14 కోట్ల డబ్బులు కూడా వెంటనే ప్రభుత్వం నుంచి తెప్పించి టిడ్కోలో ఇళు రాని వారందరికీ ఈనెలలోనే చెల్లించాలని కోరారు.

# ఉద్యోగానికి 'నైస్' విద్యార్థి ఎంపిక

**మార్కాపురం :** రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (సికింద్రాబాద్ జోన్) విడుదల చేసిన నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ లెవెల్-5 రీప్లేస్‌మెంట్ ఫేజ్-1 ఫలితాలలో మార్కాపురం పట్టణంలోని నేతాజీ ఇనిస్టిట్యూట్ అఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్(నైస్)లో శిక్షణ పొందిన యాలం సాయికిరణ్ సీనియర్ కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్ ఉద్యోగానికి ఎంపికైనట్లు నేతాజీ ఇనిస్టిట్యూట్ గౌరవ సలహాదారులు కొత్తేర్వ కాశిరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ పట్టుదలతో చేసిన ప్రయత్నం, నేతాజీ ఇనిస్టిట్యూట్ అధ్యాపక బందం కృషి వల్లే తాను ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయికిరణ్‌ను ఇనిస్టిట్యూట్ అధ్యాపక బందం తారక్, శేషు, రమణారెడ్డి, గౌతమ్, రభద్రారెడ్డి, ఫణి కుమార్, ఫణింద్రారెడ్డి అభినందించారు.

# గ్రానైట్ ఫ్యాక్టరీల్లో అధికారుల తనిఖీలు

**ప్రజాశక్తి -కనిగిరి:**

వెట్టి చాకిరి నిర్మూలనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. అందులో భాగంగా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో లేబర్, రెవెన్యూ, పోలీస్ అధికారులు, మహిళా అభివద్ధి శిశు సంక్షేమం,విద్య, సాంఘిక సంక్షేమ శాఖ,ఎన్‌జిలు మండల పరిధిలోని పునుగోడు గ్రామంలోని గ్రానైట్ ఫ్యాక్టరీల్లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లేబర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కోటేశ్వరావు మాట్లాడుతూ యాజమాన్యాలు కూలీలతో వెట్టి చాకిరి చేయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రానైట్ ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి వారికి ఇచ్చే వేతనాలను, రోజుకు ఎన్ని గంటలు పని చేస్తున్నారు, సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు సుబ్బారాయుడు, భూపాల్,పి.సుజాత,జి.


తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

బాల కాశీ నాయక్, ఆర్ఐ కష్ణ మోహన్ రెడ్డి, ఎస్‌బిసిసి జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్,విఆర్ఒ నాగరాజు, ఎఎస్‌డబ్ల్యు పి. శివా నాయక్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి. కిరణ్ రాజు,ఐ సిపిఎస్ పురుషోత్తం, ఐసిడిఎస్ సూపవైజర్ సుమతి, కానిస్టేబుల్ కాశయ్య, కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్. గుడ్ హెల్ప్ రమేష్ బాబు, సార్డ్స్ సంస్థ ప్రతినిధులు,వై.సుమన్, లక్ష్మి, సలోమి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కరీముల్లాకు నివాళి

**దర్శి :** డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ మండల నాయకుడు షేక్ కరిముల్లా (55) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని మాడపాకుల రమేష్, జూపల్లి కోటేశ్వరరావు, కరుణానిధి, సురేష్, నాగరాజు, సుబ్బారావు, శ్రీనివాసరావు, సుధాకరరెడ్డి, నరసయ్య తదితరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## గీతాంజలి స్కూల్ డైరెక్టర్ అంజలి మృతి

**దర్శి :** తాళ్ళూరు మండలం తూర్పుగంగవరంలోని గీతాంజలి హైస్కూల్ కరస్పాండెంట్ యాతం శ్రీనివాసరెడ్డి సతీమణి అంజలి (35) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతురాలు నాగంబొట్లపాలెం నుంచి బైక్‌పై వస్తుండగా ఆమె చీర బైకు చక్రంలో చుట్టుకోవడంతో కిందపడిపోయి అక్కడక్కడే మృతి చెందారు. అంజలి మృతికి ఉపాధ్యాయులు, పలువురు నాయకులు సంతాపం ప్రకటించారు.

# ఘనంగా ఆంధ్రకేసరి జయంతి వేడుకలు

**ప్రజాశక్తి - బాపట్ల**

సాహసం, త్యాగం వంటి పదాలకు టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఒక ఉదాహరణ అని ఎంపిపి చిన్నిపోతుల హరిబాబు అన్నారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. టంగుటూరి చిత్రపటాని పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, ఈఓ ఆర్డి శరత్‌బాబు, ఏఓ భాను సరోజిని పాల్గొన్నారు. **అద్దంకి :** టంగుటూరి ప్రకాశంపంతులు 152జయంతి సందర్భంగా ఈ నెల 18న స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలుగు భాషలో ప్రాథమిక వ్యాకరణంపై 50 మార్కులకు పరీక్ష నిర్వహించారు. పట్టణములోని బంగ్లా రోడ్డులోని ప్రకాశం పంతులు విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తెలుగు బాష వ్యాకరణంపై జాగర్లమూడి ప్రతాప్ పరీక్షలు నిర్వహించారు. చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవాసదన్‌లో బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం పంతులు మునిమనుమరాలు సుభాషిణి, వీరవల్లి సుబ్బారావు, శింగరకొండ రోటరీ క్లబ్ అధ్యక్షులు చిన్నిమురళీ కృష్ణ, గాడేపల్లి దివాకర్ దత్, పుట్టంరాజు శ్రీరామ చంద్ర మూర్తి, అధ్యక్షులు ఇలపావులూరి శేషతల్ప సాయి, కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ, కోశాధికారి వూటుకూరి రామకోటేశ్వరరావు పాల్గొన్నారు. **బల్లికురవ :** టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రకాశం



టంగుటూరి స్వగ్రామం వినోదరాయనిపాలెంలో నివాళి

పంతులును స్పూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కె హనుమంతరావు, ఉపాధ్యాయులు రవీంద్ర, వెంకటరావు, డేవిడ్ పాల్, గంగవరపు సునీత, నటరాజ పాల్గొన్నారు. **సంతమాగులూరు :** స్తానిక శాఖ గ్రంథాలయంలో స్వాతంత్ర సమరయోధులైన ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి, తెలుగు వాడుక భాష కోసం నిరంతరం కృషి చేసిన గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా గ్రంథ పాలకులు బాదం ఆధ్వర్యంలో ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **ఇంకొల్లు రూరల్ :** స్థానిక ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన జన్మస్థలం వినోదరాయనిపాలెం వెళ్లి ప్రకాశం పంతులుకు నివాళులర్పించారు. స్థానిక చెరువు కట్టపై ఉన్న టంగుటూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఇఓ పివి రాఘవరావు, పర్వతనేని పావని, భవనం శివలీల,పెంట్యాల పావని, బండారు అనిల్ కుమార్, అంబటి సురేష్, వసంత రఘుబాబు, గోబిదేశి ఆదినారాయణ, బ్రహ్మయ్య, గోరంట్ల సంధ్యారాణి, అంబటి అపర్ణ, నరసయ్య పాల్గొన్నారు. **రేపల్లె :** టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఎంపీడీవో కె శవపార్వతి నిర్వహించారు. టంగుటూరు ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధా చంద్ర హాసన్, ఈవోపిఆర్డి మల్లికార్జునరావు, ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు. **వేటపాలెం :** స్థానిక శాఖా గ్రంథాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మందలపు శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు కరుణమ్మ, కానిస్టేబుల్ చైతన్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిషోర్, డిజిటల్ అసిస్టెంట్ శివయ్య, మస్తాన్, జగదీష్, గ్రంథ పాలకురాలు డి ధనమ్మ పాల్గొన్నారు.



బల్లికురవ ఉన్నత పాఠశాలలో టంగుటూరికి ఘననివాళి



ఇద్దరు యాత్రికులను కాపాడిన మెరైన్ పోలీసులు

## ఇద్దరిని కాపాడిన పోలీసులు

**ప్రజాశక్తి - బాపట్ల రూరల్**

సూర్యలంక తీరానికి విహారయాత్రకు వచ్చి సముద్ర స్నానమాచరిస్తూ అలల ఉధృతికి నీటిలో మునిగి పోతున్న ఇద్దరు యువకులను గజ ఈతగాళ్ళు, మెరైన్ పోలీసులు కాపాడారు. విజయవాడకు చెందిన దేవ ప్రకాష్, మంగళగిరికి చెందిన ప్రసాద్ సముద్రంలో స్నానం చేస్తుండగా అలలు ఉధృతికి అదుపు తప్పి పీట మునిగారు. అది గమనించిన పోలీసు సిబ్బంది గజ ఈతగాళ్ల సహాయంతో వారిని కాపాడినట్లు మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. వారిని వైద్య చికిత్స నిమిత్తం వైద్యశాలకు పంపినట్లు చెప్పారు. గజ ఈతగాళ్లు నాగేశ్వరరావు, గోపి సుబ్బారావు, మెరైన్ హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, హెూంగార్డు నారాయణ, రూరల్ హెడ్ కానిస్టేబుల్ మూర్తి, కానిస్టేబుల్ వెంకట్రావును ఎస్ఐ అభినందించారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఇఒ మనోరంజని

## ఓపెన్ స్కూల్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - కర్లపాలెం**

చదువు మధ్యలో ఆపేసిన వారికి ఓపెన్ స్కూల్ విద్య ఎంతగానో దోహదపడుతుందని ఎంఇఓ మనోరంజని అన్నారు. స్థానిక సచివాలయం వద్ద బుధవారం శ్రీ భార్గవి హై స్కూల్ హెచ్‌ఎం పేరాల వెంకటసురేష్ ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ 2023-24 అడ్మిషన్లపై వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. 10వ తరగతి, ఇంటర్ విద్యను అభ్యసించాలనుకునేవారు తమ స్కూల్ నందు అడ్మిషన్లు పొందవచ్చని అన్నారు. పాత నందాయపాలెం సచివాలయం నందు కార్యదర్శి మురళి, శ్రీలక్ష్మి వాల్ పోస్టర్లు ఆవిష్కరించి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ మల్లెల రత్నబాబు, హుస్సేన్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సురేంద్ర పాల్గొన్నారు.



పోలీసు స్టేషన్ తనిఖీ చేస్తున్న ఎస్‌పి

## పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీ

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

స్థానిక పోలీస్ స్టేషన్‌ను బాపట్ల ఎస్‌పి వకుల్ జిందాల్ వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం పరిశీలించారు. తొలుత పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. స్టేషన్ పరిసరాలు, రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్‌లో ఉన్న కేసులు వాటి పరిష్కారాలు, సిబ్బంది పనితీరు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించటం, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సత్వర న్యాయం చేసేందుకు సిబ్బందికి సామాజిక దృక్పధం ఉండాలని చెప్పారు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా నేరాలు తగ్గటానికి లేదా నేరస్తుల ను గుర్తించడానికి వీలు కలుగుతుంద న్నారు. నైట్ బీటు సిబ్బంది ఎక్కడెక్కడ తిరు గుతున్నారనేది కూడా సీసీ కెమెరా ద్వారా పరిశీలన చేయవచ్చని అన్నారు. ఈ కార్య క్రమంలో రేపల్లె డిఎస్‌పి మురళికృష్ణ, సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

## ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి

**ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)**

ఖరీఫ్ సీజన్లో రైతులు, కౌలు రైతులు సాగుచేసిన పంటలను తప్పనిసరిగా ఈ క్రాఫ్ నమోదు చేయించుకోవాలని ఎఓ సిహెచ్ సునీత సూచించారు. గ్రామాలలో జరుగుతున్న ఈ క్రాఫ్ నమోదును పరిశీలించారు. రైతులు పాస్ పుస్తకం, ఆధార్ కార్డును, కౌలురైతులు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డుతో రైతు భరోసా కేంద్రాలలో ఏ రకం వరి పంట సాగు చేశారో నమోదు చేయించుకోవలన్నారు. పంట అమ్ము కోవటానికి, పంట నష్ట పరిహారం, భీమా వంటి సౌకర్యాలు పొందటానికి ఈ క్రాఫ్ తప్పనిసరి అన్నారు.

# జగనన్న కాలనీల్లో పెండింగ్ పనులను పూర్తి చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీధర్ ఆదేశం

**ప్రజాశక్తి - వేటపాలెం**

జగనన్న కాలనీలను ఈనెల 30న ప్రారంభం చేస్తున్న సందర్భంగా పెండింగ్ పనులను పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ స్థానిక అధికారులను ఆదేశించారు. మండలంలోని చల్లారెడ్డి పాలెం పంచాయితీ కొణిజేటినగర్ లే అవుట్ నందు ఎంఎల్‌ఎ కరణం బలరామ కృష్ణమూర్తితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. 80శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లైన్ డిపార్ట్మెంట్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పర్య వేక్షణకు వచ్చినట్లు తెలిపారు. మిగిలిన 20శాతం పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. పెండింగ్ ఉన్న 13ఎల క్ట్రికల్ విద్యుత్ మీటర్లను 60 సోప్ పెట్లను త్వరగా ఏర్పాటు చేయాలని అన్నారు. వాటర్ ట్యాప్ కనెక్షన్లు, ప్లాస్టింగు, లెర్నింగ్, పెయింటింగ్ పనులను సమక్షించారు.



మాట్లాడుతున్న జేసీ శ్రీధర్

ప్రభుత్వపరంగా లబ్ధిదారులకు అన్ని బిల్లులు అందించినట్లు తెలిపారు. వెలుగు కార్యాలయం ద్వారా అవసరమైన లబ్ధి దారులకు లోన్లను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. 24మంది పెండింగ్లో ఉండటం పట్ల శ్రద్ధ పెట్టాలని ఏపీఎం శ్రీనివాస రావుకు సూచించారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ సమిష్టి గా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలని అన్నారు.

**బిఎల్‌ఓల డ్యూటిని మినహాయించండి :** ఇళ్ల నిర్మాణ పనులలో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు బిఎల్వో డ్యూటీ నుండి మినహాయింపు ఇవ్వాలని మండల ఇంజనీ రింగ్ అసిస్టెంట్లు జాయింట్ కలెక్టర్ శ్రీధర్‌ను కోరారు. సమీక్ష సమావేశంలో తమ సమస్యలను జెసి దృష్టికి తెచ్చారు. తాసిల్దార్ అశోక్ వర్ధన్ సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారని జెసి చెప్పారు. కాలనీ ప్రారంభోత్సవ ప్రయారిటీని దృష్టిలో ఉంచుకొని బిఎల్ఓ డ్యూటీ మినహాయింపు గురించి చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ జీవిఎస్ కె ప్రసాద్, డ్వామా పిడి శంకర్ నాయక్, ఎస్పిపిఆర్ పిడి హరే రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి విద్యాసాగర్, పంచాయ తీరాజ్ డిఇ స్వర్ణ శేషయ్య, తాసిల్దార్ అశోకవర్ధన్, ఎంపీడీవో కె నేతాజీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పి రామ్ కుమార్, హౌసింగ్ ఏఈలు సుబ్బారావు, భాష, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సప్తతి ఉత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

**ప్రజాశక్తి - అద్దంకి**

వీరవల్లి సుబ్బారావు సప్తతి ఉత్సవ కరపత్రాన్ని సృజన అధ్యక్ష, కార్యదర్శుల నేతృత్వంలో వీరవల్లి సుబ్బారావు నివాసంలో బుధవారం ఆవిష్కరించారు. సృజన 27వ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకొని పండరంగని అద్దంకి పద్యశాసనం ప్రతిష్ఠ, 18వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 27న స్థానిక శ్రీ శ్రీనివాస ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో సాహిత్య సభ జరుగుతుందని సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకర దత్ తెలిపారు. సృజన సాహిత్య సభలో వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య) సప్తతి ఉత్సవం ఘనంగా జరుగుతుం దన్నారు. వీరవల్లి సుబ్బారావు తొట్టతొలిగా సమర్పిస్తున్న జీవిత సాఫల్య పురస్కారాన్ని



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దివాకరదత్

ప్రముఖ రాజకీయవేత్త, సాహిత్యవేత్త, వదాన్యులు మండలి బుద్ధప్రసాద్‌కి ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో కృష్ణా జిల్లా రచయితల సంఘం బాధ్యులు గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జివి పూర్ణ చంద్ పాల్గొంటారని తెలిపారు. సభలో తొలి కవిసమ్మేళనాన్ని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరి వెంకట శ్రీనివాసులు నిర్వహిస్తారని తెలిపారు. బాపట్ల రచయితల సంఘం కార్యదర్శి కవిసమ్మేళనంలో ఒక ఆవృతాన్ని నిర్వహిస్తారని తెలిపారు. సృజన వ్యవ స్థాపక అధ్యక్షులు డాక్టర్ భూసురపల్లి వేంకటేశ్వర్లు మధ్యాహ్న సభను ప్రారం భిస్తారని తెలిపారు. ప్రముఖ సాహి త్యవేత్తలు కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తేళ్ళ అరుణ, నాగభైరవ ఆదినారాయణ, నూనె అంకమ్మరావు, ఇప్పగుంట మల్లికార్జున రావు, కుర్రా ప్రసాద్ బాబు, సంకా బాబు, మహమ్మద్ రఫి, పసుమర్తి కోటయ్య, కె అనిలకుమారసూరి, పాలపర్తి జ్యోతిష్మతి, డాక్టర్ యు దేవపాలన, పుట్టంరాజు శ్రీరా మచంద్రమూర్తి, ఇలపావులూరి శేషతల్ప సాయి, అద్దంకి లెవీప్రసాద్, మలాది శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు.



గుంతలతో ప్రమాదకరంగా బల్లికురవ రోడ్డు మలుపు

## ప్రమాదకరంగా రోడ్డు మలుపు

**ప్రజాశక్తి- సంతమాగులూరు**

గ్రామంలోని బల్లికురవ రోడ్డు మలుపు వద్ద ప్రమాదం పొంచి ఉంది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నరసరావుపేట నుండి సంతమా గులూరును కలుపుతూ బల్లికురవ మీదుగా అద్దంకి వెళుతుంది. నిత్యం అద్దంకి నుండి నరసరావుపేటకు ఆర్టీసీ బస్సులు తిరుగుతుంటాయి. ఆటోలు ప్రయాణి కులతో తిరుగుతుంటాయి. ప్రతిరోజు గురిజేపల్లి గ్రానైట్ క్వారీల నుండి ట్రాలీల ద్వారా గ్రానైట్ రాళ్లు ఈ రహదారి గుండా వెలుతుంటాయి. ఈ మలుపు రహదారిలో గుంతలు ఏర్పడడంతో రాత్రులందు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీకొంటున్నాయి. రోడ్డు మలుపు గుంతలలో గ్రానైట్ ట్రాలీల నుండి రాళ్లు కింద పడిపోతున్నాయి. ప్రమాదాలలో కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. కొందరు క్షతగాత్రులైన ఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా స్పందించి రహదారి మలుపులో ఉన్న గుంతలను పూడ్చాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# త్వరలోనే ఒంగోలుకు రోజూ తాగునీరు

## మంత్రి సురేష్, ఎమ్మెల్యే బాలినేని

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

త్వరలోనే ఒంగోలు ప్రజలకు ప్రతిరోజూ పగటి వేళల్లో తాగు నీటిని అందించేందుకు శ్రీకారం చుడతామని మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎమ్మెల్యే బాలి నేని శ్రీనివాసరెడ్డి అన్నారు. అమృత్ స్కీం-1 కింద రూ.123 కోట్ల వ్యయంతో గుండ్లకమ్మ ప్రాజె క్టు నుంచి ఒంగోలుకు తాగునీరు అందించే పథకాన్ని మంత్రి సురేష్‌తో కలిసి బుధవారం బాలినేని ప్రారంభించారు. ముందుగా మంత్రి, ఎమ్మెల్యే గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద స్విచ్ ఆన్ చేసి పైప్‌లైన్ ద్వారా ఒంగోలులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు నీటిని విడుదల చేశారు. తరువాత ఒంగోలులోని రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు వద్ద ఏర్పాటు చేసిన అమృత్ స్కీం-1 పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గుండ్లకమ్మ నుంచి ఒంగోలుకు తాగునీటిని అందించే పథకం గతంలో నిధులు లేక పనులు నత్తనడకన సాగాయని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రివర్స్ టెండరింగ్ జరిపి పారదర్శకంగా పనులు చేసి పథకాన్ని త్వరితగతిన పూర్తి చేశామని తెలిపారు. ఈపథకం వల్ల ఒంగోలు ప్రజలకు మంచినీటి సరఫరా సౌకర్యం మెరుగుపడుతోందని చెప్పారు. నగరంలో మంచినీటి సరఫరాను మరింత మెరుగు పరిచి, రోజు తాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకం కింద రూ.330కోట్లు నిధులను వైసిపి ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ఈపథకానికి సంబంధించి టెండర్లు పిలిచామని, మరో ఆరుమాసాల్లో పనులు పూర్తి చేసి ప్రతిరోజు పగటి వేళల్లో నగరంలో తాగునీటిని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పురపాలక శాఖ మంత్రి సురేష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, ఇంజినీర్ కె మల్యాద్రి, పబ్లిక్ హెల్త్ ఇఇ జానీ, డిప్యూటి మేయర్ వెలనాటి మాధవరావు, కార్పొరేటర్లు ఈదర వెంకట సురేష్‌బాబు, యనమల నాగరాజు, చింతపల్లి గోపి, పలువురు వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సురేష్, బాలినేని